

జీవించేందుకే మనిషి తినాలి
సమాజ సంక్షేమానికి జీవించాలి
- డాక్టర్ బిఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రిక నందు తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి. మా మెయిల్ ఐడీ :
janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 7013030690

సంపుటి : 4 | సంచిక : 170 | ఎడిటర్ : నరేష్ సాకే | తేది : 02-01-2025 | పేజీలు : 5

# మోయలేనన్ని పాపాలు!

- అవన్నీ మేమే మోయాలంటే కుదరదు: చంద్రబాబు
- జగన్ హయాంలో సర్వం నాశనం.. రాత్రికి రాత్రే సరిదిద్దలేం.. కొంత టైం పడుతుంది
- ఆర్థిక పరిస్థితి కుప్పకూలినా పళ్ల బిగువున లాక్కొస్తున్నాం
- జగన్ మళ్లీ వస్తే ఎలాగని పారిశ్రామికవేత్తలు అడుగుతున్నారు
- ఇక రానే రాడని చెబుతున్నాం.. 6 నెలల్లో రూ.4 లక్షల కోట్లు
- పెట్టుబడులు సాధించాం.. రాష్ట్ర చరిత్రలో ఇదో రికార్డు
- విద్యుత్ ధర రూ.4.80కి తగ్గించేందుకు కృషి చేస్తున్నాం
- అదానీ వ్యవహారంలో తుది నివేదిక కోసం చూస్తున్నాం
- ఇక ఆకస్మిక తనిఖీలు ఉంటాయ్.. ప్రభుత్వ వేగం పెంచుతాం
- మీడియాతో ముఖ్యమంత్రి చంద్రబాబు చిట్‌చాట్





**అమరావతి, జనవరి 1 (జనస్వరం) :** రాష్ట్రాన్ని జగన్ తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలోకి నెట్టి వెళ్లిపోయారని.. పళ్ల బిగువున ఆ సమస్యలను భరిస్తూ ముందుకు వెళ్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మోయలేనన్ని పాపాలు ఆయన చేశారని.. సర్వనాశనం చేశారని ధ్వజమెత్తారు. 'ఆయన చేసిన పాపాలన్నీ మమ్మల్నే మోసి మునిగి పొమ్మంటే సాధ్యం కాదు. రాత్రికి రాత్రి సరిదిద్దడానికి మా దగ్గరేమీ మంత్రదండం లేదు. దిద్దుబాటుకు కొంత సమయం పడుతుంది' అని తెలిపారు. కొత్త సంవత్సరం తొలి రోజు ఇక్కడి టీడీపీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన ఆయన.. మీడియా ప్రతినిధులతో పిచ్చాపాటీ మాట్లాడారు. 'రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి మేం పారిశ్రామికవేత్తలతో మాట్లాడుతుంటే మళ్లీ జగన్ వస్తే ఎలాగని అడుగుతున్నారు. ఇక రానే రాడని కచ్చితంగా చెబుతున్నాం. పారిశ్రామికవేత్తల చెయ్యి మెలిపెట్టి వాటాలు రాయించుకోవడం, జే ట్యాక్స్ కట్టించుకోవడం ఈ ప్రభుత్వంలో లేవు. అవి చేసినవారు ఇక రారు' అని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఈ ఆరు నెలల్లో రాష్ట్రానికి రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించిందని, రాష్ట్ర చరిత్రలో ఇది రికార్డని తెలిపారు. మిగిలిన రాష్ట్రాల నుంచి తీవ్రమైన పోటీ ఉన్నా తట్టుకుని వీటిని తెచ్చామన్నారు. రూ.లక్ష కోట్ల పెట్టుబడితో పెట్టే బీపీసీఎల్ రిఫైనరీ నుంచి ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో 75 శాతం వాళ్లకు తిరిగి ఇవ్వడానికి అంగీకరించి దానిని సాధించామని చెప్పారు. ఆ రిఫైనరీ వస్తే ఆర్థిక కార్యకలాపాలు పుంజుకుంటాయని, ఉద్యోగాలు రావడంతోపాటు పెద్ద సంఖ్యలో అనుబంధ పరిశ్రమలు వస్తాయని వివరించారు. జగన్ హయాంలో ఒక్క విద్యుత్ రంగంపైనే రూ.1.25 లక్షల కోట్ల భారం పడిందన్నారు. ఆ భారం తగ్గించుకోవడానికి అడ్డగోలుగా కరెంటు బిల్లులు పెంచేశారని విమర్శించారు. 'ప్రస్తుతం కరెంటు కొనుగోలు ధర యూనిట్‌కు రూ.5.18గా ఉంది. దానిని ఈ ఏడాదిలో రూ.4.80కి తేవాలని నిర్ణయించాం. ఎన్ని మార్గాలుంటే అన్ని మార్గాలూ వెతికి పట్టుకుని ప్రజలపై భారం తగ్గించాలని ప్రయత్నిస్తున్నాం. రాబోయే రోజుల్లో కొత్తగా చార్జీలు పెంచకుండా చూస్తాం' అని తెలిపారు. బెనిఫిట్ షోలకు తెలంగాణ సర్కారు అనుమతులు నిలిపివేసినా ఏపీ ప్రభుత్వం అనుమతులు ఇవ్వడానికి సినీ రంగం నుంచి వచ్చిన విజ్ఞప్తులు కారణమా అన్న ప్రశ్నకు ఆయన సమాధానం దాటవేశారు. 'మనం దృష్టి పెట్టాల్సిన పెద్ద పెద్ద అంశాలు వేరే ఉన్నాయి. వాటిపై పనిచేయడం మాకు ప్రయారిటీ' అని వ్యాఖ్యానించారు. ఇంకా ఏమన్నారంటే..

**ఖాళీ చిప్ప చేతికిచ్చారు..**

ఈ ఏడాది మొత్తానికి రాష్ట్రం తెచ్చుకోవలసిన రుణం మొత్తాన్ని వాళ్లున్న రెండు నెలల్లోనే తెచ్చేసి వాడేసి ఖాళీ చిప్ప చేతికి చ్చి వెళ్లారు. కొత్తగా అప్పు తెచ్చుకోవడానికి కూడా దారి లేకుండా చేశారు. ఆర్థిక సంఘం నుంచి రాష్ట్రానికి రావాల్సిన రెండేళ్ల నిధులను ముందే తీసేసుకుని ఖర్చు పెట్టేశారు. దాని నుంచి కూడా వచ్చే పరిస్థితి లేదు. కేంద్ర ఆర్థిక సాయంతో నడిచే 93 పథకాల కింద నిధులు తీసుకుని దారి మళ్లించారు. ఆ పథకాలన్నీ ఆగిపోయాయి. గతంలో ఇచ్చిన నిధులు ఆ పథకాలకు ఖర్చు చేసినట్లు చూపిస్తేనే మళ్లీ కొత్తగా నిధులు వస్తాయి. దీంతో రూ.950 కోట్లు విడుదల చేసి.. ఆర్థిక సంఘం పనుల కోసం ఖర్చు చేసిన రుజువులు చూపించి.. తర్వాతి విడత నిధులు కేంద్రం నుంచి తెచ్చుకోవలసి వచ్చింది. ఈ మాదిరిగా ఇప్పటికి 74 కేంద్ర పథకాలను మళ్లీ దారిలో పెట్టాం. ఢిల్లీకి నాలుగైదుసార్లు వెళ్లి మన పరిస్థితి వివరించాను. అమరావతి, పోలవరం ప్రాజెక్టులను దారిలో పెట్టాం. అభివృద్ధి, సంక్షేమాలను బ్యాలెన్స్ చేసుకుంటూ వెళ్తున్నాం. అందుకే పేదల పింఛన్లు రూ.4 వేలకు పెంచాం. ఒక్క ఈ పద్దు కింద ఖర్చే రూ.33 వేల కోట్లు అవుతోంది. దేశంలో ఏ రాష్ట్రమూ ఇంత ఇవ్వడం లేదు. గుజరాత్ వంటి రాష్ట్రాలు రూ.1,000 లోపే ఇస్తున్నాయి. అన్న క్యాంటీన్లు తెరిచాం. దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ఇంకా ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటివి ఇవ్వాలి. ఒకదాని వెంట ఒకటి ఇస్తాం. మేం సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించినప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై మాకున్న అంచనా వేరు. కానీ అధికారంలోకి వచ్చాక లోతుగా చూస్తే ఎంత ఘోరంగా ఉందో తెలిసింది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇంత లోతుగా మాకు తెలియదు. అయినా జగన్ మాదిరిగా మేం దులపరించుకుని పోదలచుకోలేదు. ఉద్యోగులకు వారంలోగా సీపీఎస్ రద్దుచేస్తానని హామీ ఇచ్చి.. తర్వాత దాని గురించి అవగాహన లేక చెప్పామని ఆయన దులిపేసుకొన్నాడు. మద్య నిషేధం గురించి ఎన్నికల ముందు పెద్ద పెద్ద మాటలు చెప్పి తర్వాత మాట మార్చేశాడు. ఇసుక తక్కువ రేటుకు దొరికే ఏర్పాటు చేస్తానని చెప్పి తన జేబులు నింపుకొన్నాడు.

**ఎవరు తప్పుచేసినా కఠినంగా ఉంటాం..**

మా ఎమ్మెల్యేలకు కౌన్సెలింగ్ ప్రారంభించాం. వారిని పిలిచి మాట్లాడుతున్నాం. ఇప్పటికే కొందరితో మాట్లాడాను. ప్రజల్లో పార్టీ ఇమేజ్ కాపాడుకోవాలి. ఎంత స్థాయివారు తప్పుచేసినా ఊరుకునేది లేదు. ఎమ్మెల్యేలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే కుదరదు. ప్రజాజీవితంలో ఉన్నప్పుడు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. తప్పు ఎమ్మెల్యేలు చేసినా.. అధికారులు చేసినా.. కింది స్థాయిలో నాయకులు, కార్యకర్తలు చేసినా కఠినంగా ఉంటాం. వారివల్ల పార్టీకి చెడ్డపేరు వస్తే సహించేది లేదు. ఆ విషయంలో బాధ్యతగా ఉండడం వల్లే టీడీపీ 40 ఏళ్లుగా ప్రజల్లో నిలిచి ఉంది. మా పార్టీలో కూడా కొందరు ఆవేశపూరితంగా తమ అభిప్రాయాలు చెబుతూ ఉంటారు. నాయకుడిగా అందరి అభిప్రాయాలూ తెలుసుకుని నా నిర్ణయం నేను చేయాలి. పొత్తులపై మా కేడర్ అభిప్రాయం ఒకలా ఉండేది. నా నిర్ణయం మరొక రకంగా ఉంది. ప్రతివారూ తమ ఎజెండానే అమలు చేయాలంటే సాధ్యం కాదు. మేం దీర్ఘకాలిక వ్యూహంతో పని చేయాలనుకుంటున్నాం. హైదరాబాద్‌ను దేశంలో మ రే నగరం కానంత అభివృద్ధి చేసినా ఎన్నికల్లో ఓడిపోయాను. అన్ని ఇజాలు పోయి ఇప్పుడు మెటీరియలిజం వచ్చింది. మాకేం చేస్తావో ముందు అది చెప్పు అని అంటున్నారు.

**కూటమిలో మాట్లాడుకుంటున్నాం..**

వైసీపీలో అవినీతి ఆరోపణలకు గురైన నేతలు కూటమిలోని ఏదో ఒక పార్టీలో చేరి షెల్టర్ తీసుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. మిత్రులం అంతర్గతంగా మాట్లాడుకుంటున్నాం. యథాలాప వ్యాఖ్యలు సరికాదు. చరిత్రలో లేని విధంగా ఈసారి టీడీపీ సభ్య త్వం కోటికి చేరువవుతోంది. ఎమ్మెల్యేల పనితీరు బాగున్న నియోజకవర్గాల్లో సభ్యత్వ నమోదు బాగా జరుగుతోంది. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో మా పార్టీ నేతలు, కేడర్ చాలా బాగా పనిచేశారు. కానీ పని చేసిన వారు ఉన్నంత సంఖ్యలో పదవులు లేవు. అయినా నీటి సంఘాలు, సహకార సొసైటీలు, మార్కె ట్ కమిటీలు, దేవాలయ కమిటీలు, స్థానిక సంస్థలు వంటి వాటిలో సర్దుబాటు చేసే ప్రయత్నం చేస్తున్నాం.

**బీసీలకు పెద్దపీట..**

ఈసారి బీసీ వర్గాలకు ప్రభుత్వంలో బాగా ప్రాధాన్యం ఇస్తున్నాం. చరిత్రలో మొదటిసారి రాష్ట్రంలో బీసీ వర్గానికి వ్యక్తిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని చేశాం. డీజీపీ కూడా అదే వర్గాలకు చెందిన వ్యక్తి. మా పార్టీ అధ్యక్షుడు కూడా బీసీయే. మంత్రివర్గంలో కూడా వారికి బాగా పెద్ద ప్రాతినిధ్యం ఇచ్చాం.

**త్వరలో ఆకస్మిక తనిఖీలు**

త్వరలో నా ఆకస్మిక తనిఖీలు మొదలవుతాయి. ప్రభుత్వ శాఖల్లో పనితీరు ప్రమాణాలు మెరుగుపరుస్తాం. ప్రభుత్వ పనితీరులో వేగం పెంచుతాం. 150 రకాల సేవలను వాట్సాప్ ద్వారా పొందే ఏర్పాటు చేస్తున్నాం. అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద క్యూ ఆర్ కోడ్ పెట్టి.. అధికారులు, ఉద్యోగుల పనితీరుపై ప్రజలు ఫీడ్ బ్యాక్ ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాం. పింఛన్ల పంపిణీని పరిశీలించే టెక్నాలజీ ప్రవేశపెడుతు న్నాం. తాజా సర్వే ప్రకారం 7 శాతం లబ్ధిదారులను కొంత దూరం పిలిపించారు. ఎందుకలా చేశారో కారణాలు కనుక్కుంటున్నాం. ధాన్యం కొనుగోలు సమయంలో తేమ శాతాన్ని సరిగ్గా లెక్కవేయడానికి కొత్త పరికరా లు సరఫరా చేస్తాం. ధాన్యం మిల్లుకు చేరిన వెంటనే రైతు ఖాతాలో డబ్బు పడేలా చూస్తాం. సామాన్య ప్రజలు తమ సమస్యను తెలపడానికి నోటితో చెబితే రికార్డయి.. సంబంధిత శాఖకు వెళ్లే కృత్రిమ మేధ(ఏఐ) టెక్నాలజీని ప్రవేశపెట్టబోతున్నాం.

**మెతక వ్యక్తిని కాదు..**

మా ప్రభుత్వం కావాలని రాజకీయ కోణంలో ఎవరినీ వేధించదు. అదే సమయంలో తప్పులు చేసిన వారిని ఉపేక్షించదు. నేను 1995లో మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజాన్ని కఠినంగా అణచివేశాను. నేను మెతక వ్యక్తినైతే వీటిని అణచివేయలేను. రాజకీయ కక్ష సాధింపులకు మేం వ్యతిరేకం. కానీ దోచుకున్న వారిని వదిలిపెట్టం. ఒకట్రెండు అవినీతి కేసుల్లో అరెస్టులు కూడా కాకముందే నిందితులకు బెయిల్ ఎలా వచ్చిందో సమీక్ష చేస్తాం.

**అమెరికా తుది నివేదిక కోసం..**


విద్యుత్ ఒప్పందాల్లో అవినీతి జరిగిందని ఆరోపిస్తూ అదానీ కంపెనీలపై అమెరికా ప్రభుత్వం నమోదు చేసిన కేసులో తుది నివేదిక కోసం ఎదురు చూస్తున్నాం. ఈ కేసు నాకు లడ్డూ మాదిరిగా దొరికిందని మీరు అనుకోవచ్చు. కానీ నాకు విశ్వసనీయత ముఖ్యం. రేపు అమెరికా ప్రభుత్వం కాదంటే ఇబ్బంది పడాలి. అందుకే తుది నివేదిక కోసం చూస్తున్నాం.

**సినిమా రంగంపై అమరావతి ప్రభావం!**

భవిష్యత్‌లో సినిమా రంగంలో అమరావతి కూడా ప్రభావం చూపే ప్రాంతం అవుతుంది. మొదట్లో ఈ రం గానికి బెజవాడ కేంద్ర స్థానంగా ఉండేది. స్టూడియోలు, నటులంతా మద్రాసులోనే ఉన్నా.. సినిమా పంపిణీ సంస్థలు, ఇతర సంస్థలు బెజవాడలోనే ఎక్కువగా ఉండేవి. ఆ రంగంలో హైదరాబాద్ ప్రాముఖ్యం విస్తరించింది. ఇప్పుడు పరిస్థితి ఇంకా మారింది. భవిష్యత్‌లో అమరావతి కూడా ప్రభావం చూపించే స్థాయికి రావచ్చు. నిన్న నరసరావుపేట, ఈ రోజు కనకదుర్గమ్మ గుడికి వెళ్లినప్పుడు నా పట్ల ప్రజల స్పందన చూసి చాలా ఆనందం కలిగింది. నేను ఏదో చేస్తానన్న నమ్మకం వారిలో స్పష్టంగా కనిపిస్తోంది. అది నా బాధ్యతను మరింత పెంచుతోంది. బీజేపీ గుజరాత్‌లో వరుసగా ఏడు సార్లు, కేంద్రం, హరియాణాలోనూ వరుసగా మూడుసార్లు గెలిచింది. అది ఎలా సాధ్యమైం దో అధ్యయనం చేస్తున్నాం. పని చేయడం ఒకటే చాలదు. ప్రజలు నిరంతరం మనతో ప్రయాణం చేసేలా చూసుకోవాలి.

– సీఎం చంద్రబాబు

## జీవితం - వి"చిత్రం"




## ఈ రోజు పంచాంగం వేళలు

తేదీ : 01 జనవరి 2025,
తిథి : శుద్ధ పాడ్యమి (తె.03:25వ.కు), శుద్ధ విదియ (02తా తె.02:26 వ.కు), నక్షత్రం : ఉ/షాఢ (రా.11:48వ.కు),
బ్రహ్మ ముహూర్తం : తె.04:55ల తె.05:43
రాహుకాలం : మ.12:01ల మ.01:23,
యమగండం : ఉ.07:54 ఉ.09:16,
వర్జ్యకాలం : ఉ.08:01ల ఉ.09:16,

## ఈ రోజు నమాజ్ వేళలు

తేదీ : 01 జనవరి 2025
ఫజర్ : తెల్లవారుజామున గం. 05:29
సూర్యోదయం : ఉదయం గం. 06:44
జొహర్ : మధ్యాహ్నం గం. 12:24
అసర్ : సాయంత్రం గం. 03:38
మఘ్రిబ్ : సాయంత్రం గం. 06:02
ఇషా : రాత్రి గం. 07:18




జన స్వరం

**విలేకరులు కావలెను**


"జనస్వరం" ఈ-దినపత్రిక (వెబ్ పత్రిక) నందు పని చేయుటకు
రెండు తెలుగు రాష్ట్రాల్లో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి విలేకరులు కావలెను..
అసక్తి ఉన్న వారు సంప్రదించండి..

సాయి కల్యాణ్
ఫోన్ నెం : 7013030690
మేనేజింగ్ డైరెక్టర్, జనస్వరం మీడియా

## ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎంగా.. పవన్ నేతృత్వంలో జరిగిన

# అభివృద్ధి కార్యక్రమాల సమాహారం ఇదే!

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఆరు నెలలు పూర్తయింది. టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి.. అధికార వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించింది. సీఎంగా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ భాధ్యతలు చేపట్టారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ప్రజలకు అందించేందుకు కృషిచేస్తున్నారు. అయితే న్యూ ఇయర్ సందర్భంగా పిఠాపురం ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా వివరించారు. ప్రగతి – పారదర్శకత – సుస్థిరత – జవాబుదారీతనం నాలుగు స్తంభాలుగా ప్రజలు ఎన్నుకున్న మంచి ప్రభుత్వంలో పిఠాపురం ఎమ్మెల్యేగా, డిప్యూటీ సీఎంగా, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ, పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖా మంత్రిగా పవన్ కళ్యాణ్ నేతృత్వంలో గత ఆరున్నర నెలల్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల సమాహారం అంటూ ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎంఓ వరుస ట్వీట్స్ చేసింది. "ప్రియమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు, వివిధ రాజకీయ పార్టీ నాయకులకు, ఆడపడుచులకు, మిత్రులకు, వ్యాపార వేత్తలకు, ఉద్యోగులకు, వివిధ రంగాల ప్రముఖులకు, కార్మిక, కర్షక వర్గాలకు నా రైతు సోదరులకు, భావితరం భవిష్యత్తు విద్యార్థులకు, పారిశుధ్య కార్మికులకు, ముఖ్యంగా నా పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు నా హృదయపూర్వక నమస్కారాలు. ముందుగా మీ అందరి జీవితాలు సంతోషంతో నిండాలని, ఆరోగ్యంతో ఉండాలని, ఆర్థికంగా, వృత్తి, వ్యాపార రంగాలలో విజయం సాదించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్డీయే ప్రభుత్వం తరపున ఆకాంక్షిస్తున్నాను. గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీ అమలుకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దశ, దిశా మార్చే విధంగా అన్ని రంగాలలో ముందుకెళ్తూ, సంక్షేమాభివృద్ధి సాదించేందుకు.. ప్రధాని నరేంద్రమోడీ మార్గదర్శకత్వంలో, సీఎం చంద్రబాబు నాయకత్వంలో అహర్నిశలు కృషి చేస్తామని మాట ఇస్తున్నాం. అదే సందర్భంలో ప్రజలందరూ కూడా మీ మీ ప్రాథమిక భాధ్యతలు సక్రమంగా నిర్వహించి రాష్ట్రాన్ని క్లీన్ అండ్ గ్రీన్ ఆంధ్రగా తీర్చి దిద్దడంలో ప్రధాని ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ భారత్ కలను సాకారం చేయడంలో భాగం కావాలని, తద్వారా దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలచి, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధించడంతో పాటుగా, పర్యాటకులను ఆకర్షించి టూరిజం అభివృద్ధికి పాటు పడాలని పిలుపునిస్తున్నాను. గత సంవత్సరం ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిపై మీరు చూపించిన ప్రేమ మరువలేనిది. గత సంవత్సరం దశాబ్ద పోరాటానికి ఫలితంగా మీరు చూపించిన ప్రేమ, ఎన్డీయే కూటమికి అందించిన చారిత్రాత్మక విజయం మరువలేనిది. అన్ని వర్గాలు ఏకమై ఒక్క గొంతుగా మారి రాష్ట్ర భవిష్యత్తు కొరకు, వ్యవస్థ ప్రక్షాళన కోసం పోలింగ్ బూత్‌లకు తరలి వచ్చి ప్రజాస్వామ్యాన్ని కాపాడిన విధానం నా గుండెలకు హత్తుకుంది. పిఠాపురం ఎమ్మెల్యేగా పూజలు ఎన్నుకుంటే.. డిప్యూటీ సీఎంగా, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి. గ్రామీణ నీటి సరఫరా.. పర్యావరణ, అటవీ. సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రిగా మీ ప్రేమ నాకు భాధ్యతలు తెచ్చి పెట్టింది. భాధ్యతలు చేపట్టిన నాటి నుండి త్రికరణ శుద్దిగా నా కర్తవ్యాలు నిర్వహిస్తున్న సమయంలో ఎన్డీఏ ప్రభుత్వ పారదర్శకత, జవాబుదారీతనంలో భాగంగి గత ఆరున్నర నెలల కాలంలో జరిగిన కార్యక్రమాలు, అభివృద్ధి పనుల వివరాలు, రాష్ట్ర భవిష్యత్తు కోసం తీసుకున్న పలు నిర్ణయాలు మీకు తెలియజేయడం నా బాధ్యతగా భావిస్తున్నాను. భవిష్యత్తులో కూడా మీ ప్రేమ, మద్దతు ఇలాగే ఉండాలని కోరుకుంటూ.. మీ పవన్ కళ్యాణ్ అంటూ ట్వీట్ సారంశం



## ఎడిటోరియల్






జమ్ము సాయి కల్యాణ్,
పొలిటికల్ అనలిస్టు,
మేనేజింగ్ డైరెక్టర్,
జనస్వరం మీడియా.

## ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలు చెల్లించేలా చూడాలి

### ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డికి ఎస్టీయూ వినతి



**పులివెందుల జనవరి 1 (జనస్వరం) :** ఉపాధ్యాయులకు చెల్లించవలసిన డీఏ, సరెండర్ లీవ్, పిఎఫ్, ఏపీజిఎల్ఐ తదితర ఆర్థిక బకాయిల చెల్లింపుకు చొరవచూపి చెల్లించేలా చూడాలని ఎస్టీయూ సంఘ పక్షాన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఎస్టీయూ బుధవారం వినతి పత్రం సమర్పించారు. డీఏ అరియర్ బిల్లులు చేసుకునే అవకాశం సీఎఫ్ఎంఎస్ లాగిన్‌లో కల్పించడం లేదని, వెంటనే డీఏ అరియర్ బిల్లులు క్లైమ్ చేసుకునే అవకాశం కల్పించేలా చూడాలని కోరారు. అలాగే ఫిబ్రవరి నెలలో గ్రూప్–2 పరీక్ష, మార్చి 26,27న డిప్యూటీ ఈవో పరీక్ష నిర్వహిస్తున్నందున అభ్యర్థులు ప్రిపేర్ కావడానికి తగినంత సమయం దొరకనందున డిప్యూటీ ఈవో పరీక్షను మే నెలలో నిర్వహించాలని, డిప్యూటీ ఈవో ప్రిలిమినరీ పరీక్ష ఆన్లైన్ ద్వారా నిర్వహించేటప్పుడు మధ్యలో షట్ డౌన్ కావడం వల్ల అభ్యర్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, తక్కువ మంది అభ్యర్థులు ఉన్నందున పరీక్షను ఆఫ్లైన్లో నిర్వహించేలా చూడాలని ఎస్టీయూ నాయకులు ప్రాతినిధ్యం చేశారు. ఉపాధ్యాయులకు బోధనేతర కార్యక్రమాల భారం ఎక్కువగా ఉన్నందున తగ్గించుటకు చొరవ చూడాలని కోరడం జరిగింది. అర్హులైన స్కూల్ అసిస్టెంట్లకు జేఎల్ పదోన్నతులు కల్పించుటకు వీలుగా జీఓ 223 ను రద్దు చేయించి జేఎల్ పదోన్నతులు కల్పించాలని కోరారు. 1998, 2008 డీఎస్సీ ఎంటీఎస్ ఉపాధ్యాయులకు 62 సంవత్సరాల పదవీ విరమణ వయస్సు, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. అనంతరం ఎస్టీయూ డైరీ, క్యాలెండర్లను ఎమ్మెల్సీ ఆవిష్కరించారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు బండి సుధాకర్ రెడ్డి, ఎస్. దాదా పీర్, రాష్ట్ర కౌన్సిలర్స్ ఏవి సుధాకర్ రెడ్డి, అంగడి నాగేంద్ర, శివారెడ్డి జిల్లా బాధ్యులు కె.వి భాస్కర్ రెడ్డి, ఏ. మునిబాబు,. శంకర్ నాయక్, వనమాల సురేష్ మహేశ్వరరెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, గోపాల్ రెడ్డి నాగరంగేశ్వర రెడ్డి విజయ వర్ధన్ రెడ్డి, కాశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అపర దాన కర్ణుడు బుడ్డా వెంగల్ రెడ్డి



**పులివెందుల, జనవరి 1 (జనస్వరం) :** అపర దాన కర్ణుడు బుడ్డావెంగల్ రెడ్డి అని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్రఅధ్యక్షుడు యర్రపు రెడ్డి సురేంద్ర రెడ్డి కొనియాడారు. పులివెందుల పట్టణంలో బుధవారం బుడ్డా వెంగల్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1866లో రాయలసీమలో కరువు సంభవించినప్పుడు తన ఆస్తినంతా వెచ్చించి ప్రజలను కాపాడిన మహానుభావుడు బుడ్డా వెంగళరెడ్డి అన్నారు. ఆ కాలంలోనే ఒక పూటకు ఎనిమిది వేల మందికి తక్కువ కాకుండా తిండి పెట్టి ఆకలి తీర్చిన దాన కర్ణుడు అన్నారు. బుడ్డా వెంగళరెడ్డి ఉయ్యాలవాడలో పాఠశాలలు నిర్మించి శివరామశా అనే పండితుని కుటుంబాన్ని పోషిస్తూ విద్యాదానం చేశారని తెలిపారు. బుడ్డా వెంగళ రెడ్డి 1.1.1840 సంవత్సరంలో పుట్టి 1900 డిసెంబర్ 31వ తేదీ ఆయన మరణించారు ఉన్నారు. బుడ్డా వెంగళ్రెడ్డి డిసెంబర్ 31వ తేదీ వర్ధంతి వేడుకలు, జనవరి ఒకటో తేదీ జయంతి వేడుకలు జరుపుకోవడం చాలా సంతోష తగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సర్వోత్తమ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## రామం-రావణం సినిమా అంకురార్పణం

- ఏలూరులో టైటిల్ ప్రకటించిన ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి కృష్ణ కిషోర్
- దాసరి సారథి డైరెక్టర్‌గా, కావూరి లావణ్య నిర్మాతగా కథ సిద్ధం.
- వంద కోట్ల భారీ బడ్జెట్ తో నిర్మాణానికి సన్నాహాలు.
- త్వరలో సెట్స్ మీదకు రామం-రావణం సినిమా.



**ఏలూరు, జనవరి 1 (జనస్వరం) :** సనాతన ధర్మాన్ని పరిరక్షణకు ప్రతీ హిందువూ సంఘటితం కావాలని రాష్ట్రీయ స్వయం సేవక సంఘటితం జాతీయ ప్రధాన కార్యదర్శి కృష్ణ కిషోర్ పిలుపునిచ్చారు. బుధవారం ఏలూరు దొండపాడులోని బాబా శివ అఘోరీజీ పీఠంలో రామం–రావణం సినిమా పేరును శ్రీశ్రీశ్రీ శివ అఘోరీజీ ప్రారంభించారు. ఈసందర్భంగా కృష్ణ కిషోర్ మాట్లాడుతూ భారతదేశం హిందూ దేశమని, భారతీయులందరూ హిందువులేనని, పాచ్యాత్యదేశ పోకడలతో మన సనాతన ధర్మాన్ని కాపాడుకునేందుకు ప్రతీ హిందువూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. హిందూ సనాతన ధర్మాన్ని ప్రపంచానికి తెలియజేసేలా రామం–రావణం చిత్ర నిర్మాణం చేపట్టడం హర్షణీయమని శ్రీ శ్రీ శ్రీ బాబా శివ అఘోరి నిర్మాత కావూరి లావణ్యను అభినందించారు. తెలుగువారిగా రామం–రావణం సినిమా ద్వారా ప్రపంచ వ్యాప్తంగా హిందువుల గొప్పతన్నాన్ని తెలియజేయుటకు నాంధి పలకటం శుభపరిణామని పేర్కొన్నారు. వేదాలలో నిఘూడంగా ఉన్న విజ్ఞానాన్ని వెలికి తీసి సనాతన ధర్మం గొప్పతనాన్ని చాటి చెప్పే తొలి ప్రయత్నంలో భాగంగా భారతీయ చలన చరిత్రలో మునుపెన్నడూ చూడనటువంటి అధునాతన టెక్నాలజీని ఉపయోగించి వంద కోట్ల భారీ బడ్జెట్‌తో రామం–రావణం సినిమా నిర్మిస్తున్నట్లు కాంగ్రెస్ నాయకురాలు, నిర్మాత, కావూరి లావణ్య తెలిపారు. ఇదిలా ఉండగా రామం–రావణం సినిమాకు దర్శకుడిగా విజయవాడకు చెందిన ప్రముఖ దర్శకుడు దాసరి సారథి దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కనుంది. ఇప్పటికే కథ సిద్ధం చేసుకోగా నటీ నటులు ఎంపిక కూడా 90 శాతం పూర్తయింది. త్వరలో ఈ సినిమాను సెట్స్ మీదకు తీసుకువెళ్తున్నట్లు చిత్ర యూనిట్ పేర్కొంది. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకురాలు కావూరి లావణ్య తెలుగు ప్రజలకు ఇంగ్లీషు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## మోడీ నూతన సంవత్సరం కానుకపై హర్షం వ్యక్తం చేసిన బీజేపీ కిషన్ మోర్చా ఆర్గానిక్ సెల్ స్టేట్ కన్వీనర్ చింతా శరత్ కుమార్ రెడ్డి



**కదిరి, జనవరి 1 (జనస్వరం) :** పీఎం కిసాన్ సన్మాన్ నిధ పథకం కింద రైతులకు ఇవ్వబడుతున్న రూ.6 వేల నిధిని రూ.10వేలకు పెంచిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్ణయంపై బీజేపీ కిషన్ మోర్చా ఆర్గానిక్ సెల్ స్టేట్ కన్వీనర్ చింతా శరత్ కుమార్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ఈ నిర్ణయం ప్రతి రైతు కుటుంబానికి నూతన సంవత్సరం కానుకలాంటిదని" అభివర్ణించారు. భారత ప్రభుత్వం వ్యవసాయ రంగ అభివృద్ధికి చేపడుతున్న పలు కీలక చర్యలను ప్రత్యేకంగా ప్రశంసించారు.

**రైతుల కోసం భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు :**

**పీఎం కిసాన్ సన్మాన్ నిధి :** ప్రతి రైతు కుటుంబానికి ఏటా 10వేల రూపాయల ఆర్థిక సహాయం.
**మృద సార పరీక్ష పథకం :** రైతులకు భూమి ఉప్పికరానికి సంబంధించి జాగ్రత్త సూచనలు.
**ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన :** పంట నష్టాలకు బీమా పరిరక్షణ.
**కిసాన్ క్రెడిట్ కార్డు :** తక్కువ వడ్డీ రేట్లకు రుణాలందుబాటు.
**ఆర్గానిక్ వ్యవసాయ ప్రోత్సాహం :** సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక ఉపకరణాలు. రైతు సంక్షేమానికి అంకితమై ఉన్న కేంద్ర ప్రభుత్వం రైతుల భవిష్యత్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందని చింతా శరత్ కుమార్ రెడ్డి తెలిపారు.

## పప్పుల చలపతిరావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రగడ



**యలమంచిలి, జనవరి 1 (జనస్వరం) :** బుధవారం మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పుల చలపతిరావుని వారి స్వగృహంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి, జన్మదిన శుభాకాంక్షలు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## సైకిళ్లు పంపిణీ




**పులివెందుల, జనవరి 1 (జనస్వరం) :** పట్టణంలోని స్టేట్ బ్యాంక్ (మెయిన్) చీఫ్ మేనేజర్ శ్యామల రావ్ ఆధ్వర్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ వారి సహకారంతో నూతన సంవత్సరం శుభా కాంక్షలతో ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మెయిన్) పాఠశాలలో విద్యలో ప్రతిభ చూపుతున్న పేద విద్యార్థులు 10వ తరగతి విద్యార్థిని రజిత, 9వ తరగతి విద్యార్థిని నిహారికలకు బుధవారం సైకిళ్లను పం పిణీ చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ శ్యామల రావు మాట్లాడుతూ పేద విద్యార్థులై, విద్యలో ప్రతిభ చూపుతున్న బాలికల చదువుకు ప్రోత్సాహం అందించే దిశగా ఈ సైకిల్‌లను పంపిణీ చేసినట్టు ఆయన తెలిపారు.

## కబడ్డీ, రన్నింగ్ రేస్ పోటీలలో ఆంధ్ర అమ్మాయి కర్ణాటకలో విజయం



**కదిరి, జనవరి 1 (జనస్వరం) :** నియోజకవర్గంలోని అతి మారుమూల ప్రాంతం పూల కుంటలో జన్మించిన వర్షిత రెడ్డి విద్యార్థిని కర్ణాటక బెంగళూరులో ఐకాన్ స్కూల్ ఎక్స్లెలెన్స్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న అమ్మాయి ఇటీవల జరిగిన కబడ్డీ, రన్నింగ్ రేస్ పోటీలలో రెండు మొదటి బహుమతులు సాధించినందుకు ఆయా పాఠశాల సిబ్బంది, కుటుంబ సభ్యులు అమ్మాయికి అభినందనలు తెలుపుతూ ప్రశంసలు కురుపించారు. ఆంధ్రాలో పుట్టి కర్ణాటకలో తమ ప్రతిభను చూపించినందుకు ఈ అమ్మాయి భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించి అటు ఆంధ్రప్రదేశ్ ఇటు కర్ణాటకకు, దేశానికి తమ కుటుంబ సభ్యులకు గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అందరూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బందితో పాటు విద్యార్థిని అమ్మమ్మ గిరిజమ్మ, అమ్మ షీలా, తులసి, ఈశ్వరమ్మ తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఫలించిన సీపీఐఎం పోరాటం..!

### కుకట్‌పల్లి బిహెచ్‌ఎల్ సర్వీస్‌ల పునరుద్ధరణ...!




**భద్రాచలం, జనవరి 1 (జనస్వరం) :** పదవులు ఉన్నా లేకపోయినా అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ప్రజా సంక్షేమం కోసం చిత్తశుద్ధితో చేసే ప్రజా పోరాటాలకు విజయాలు తప్పవని మరోసారి రుజువైంది. సామాన్య ప్రజలకు ఆర్టీసీ సేవలను దూరం చేస్తూ అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని నిరసిస్తూ సిపిఐ ఎం ఆధ్వర్యంలో చేసిన దశల వారి పోరాట ఫలితంగా రద్దయిన ఆర్టీసీ సర్వీసులను అధికారులు పునర్దించారు. వివరాల్లోకెళ్తే ఎన్నో ఏళ్లగా భద్రాచలం నుండి హైదరాబాద్ కుకట్పల్లి బిహెచ్‌ఎల్ సర్వీసులు నడుస్తుండగా ఇటీవల కాలంలో నష్టాల పేరుతో ఆయా సర్వీసులను ప్రజా ఆమోదం లేకుండా ఆర్టీసీ అధికారులు రద్దు చేయడంతో తప్పని పరిస్థితులలో ఈ ప్రాంత ప్రయాణికులు ప్రైవేట్ బస్సులు నమ్ముకోవలసిన పరిస్థితి ఏర్పడగా ఈ విషయం పై పూర్తి అధ్యయనం చేసిన సిపిఐ ఎం బృందం మొదటి దఫాగా డిపో మేనేజర్ కి వినతిపత్రం అందించి బిహెచ్ఇఎల్ కుకట్పల్లి సర్వీసింగ్ రద్దు చేయడంతో జరిగే నష్టాన్ని వివరించి ఆయా సర్వీసులను పునర్దించాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం విన్నపాని అధికారులు పెడచెవిన పెట్టిన ఫలితంగా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆర్టీసీ డిపో ముందు ధర్నాకు దిగి సర్వీస్ను పునర్దించేంతవరకు భద్రాచలం డిపో నుండి ఒక బస్సును కూడా కదిలించే ప్రసక్తే లేదని హెచ్చరించి ధర్నాని కొనసాగించారు. పోరాటం ఉధృతం అవుతుందన్న విషయాన్ని గుర్తించిన ఆర్టీసీ అధికారులు సిపిఎం బృందంతో చర్చలు జరిపి జనవరి 1 నుండి కుకట్పల్లి బిహెచ్‌ఎల్ సర్వీస్‌లు ప్రారంభం చేస్తామని, అదేవిధంగా గతంలో లాగానే కార్మికులకు మూడు రోజుల మాస్టరు కల్పిస్తామని హామీ ఇచ్చారు. సిపిఎం బృందానికి ఇచ్చిన హామీ మేరకు జనవరి 1 నుండి రద్దయిన సర్వీసులు గతంలో లాగానే డ్రైవర్లకు మూడు మాస్టర్ల అవకాశాన్ని కల్పిస్తూ డిపో మేనేజర్ తిరుపతి పత్రిక ప్రకటన విడుదల చేశారు. గతంలో భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్యుల కొరత నిరసిస్తూ సిపిఐఎం చేసిన దశ వారి పోరాట ఫలితంగా ప్రభుత్వ వైద్యశాలకు వైద్య సిబ్బందిని సాధించుకున్న విజయం మరువక ముందే మరోసారి ఈ ప్రాంత ప్రజల తరఫున సిపిఐఎం చేసిన పోరాటం ఫలితాన్ని ఇచ్చి సామాన్య ప్రజలకు ఆర్టీసీ సేవలు అందుబాటులోకి వచ్చాయని ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బసవతారకంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**హైదరాబాద్, జనవరి 1 (జనస్వరం) :** బసవతారకంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలను బుధవారం సంబరాలు చేసుకున్నారు. బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇన్స్టిట్యూట్‌లో 2025 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాన్సర్‌తో పోరాడుతున్న చిన్నారులతో కలసి నందమూరి బాలకృష్ణ హాస్పిటల్ సిబ్బంది ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. క్యాన్సర్‌తో పోరాడుతున్న చిన్నారులతో పాటూ హాస్పిటల్‌లో పని చేసే వైద్యులకు స్వయంగా కేక్‌ను తినిపించారు. అనంతరం చిన్నారులకు ప్రత్యేకమైన బహుమతులు అందజేశారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన వారినుద్దేశించి మాటాడుతూ సంస్థ 25 వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా వజ్రోత్సవాలను నిర్వహించుకోబోతున్నామని వెల్లడించారు. సినిమాలలో కాని, అన్ స్టాపబుల్ కార్యక్రమాలలో వినోదాన్ని పంచుతూ హాస్పిటల్ వ్యవహారాలను విజయవంతంగా ముందుకు తీసుకొని వెళ్లడానికి ఏదో శక్తి తనను నడిపిస్తోందన్నారు. త్వరలోనే హైదరాబాదులోని హాస్పిటల్‌ను విస్తరిస్తూ ఆంధ్రప్రదేశ్ లోని తుళ్లూరు ప్రాంతంలోనూ హాస్పిటల్ నిర్మాణాన్ని ప్రారంభించి పూర్తి చేస్తామని ప్రకటించారు. ఇలా సంస్థ పురోగతికి దోహదపడిన దాతలు, గత పాలకమండలి సభ్యులు, పని చేసిన వైద్యులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేస్తూ వజ్రోత్సవాల సందర్భంగా ఇప్పటి వరకూ పని చేసిన తీరును పునశ్చరణ చేసుకొని మరింత ముందుకు తీసుకొని వెళ్లడానికి కట్టుబడి ఉన్నామన్నారు. ప్రజలకు వైద్యం చేయాలి, సేవ చేయాలని దృక్పథంతోనే హాస్పిటల్ నడుస్తుందని చెప్పారు. చివరగా తెలుగు ప్రజలకు, అభిమానులకు, హాస్పిటల్ సిబ్బందికి మరోమారు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సర వేడుకలలో నందమూరి బాలకృష్ణ, ఛైర్మన్, డాక్టర్ టి.ఎస్.రావు, మెడికల్ డైరెక్టర్, డా ఫణి కోటేశ్వర రావు, డా కల్పనా రఘునాథ్, ఆసోసియేట్ డైరెక్టర్ లతో పాటూ పలువురు వైద్య విభాగాధిపతులు, వైద్యులు, వైద్యేతర సిబ్బంది, నర్సింగ్ పారా మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బురాన్‌పూర్ నుండి చెరువుముందలి తాండకు బీటీ రోడ్డు పనులు ప్రారంభం





**బొంరాస్‌పేట, జనవరి 1 (జనస్వరం) :** మండల పరిధిలోని బురాన్ పూర్ గ్రామం నుండి చెరువు ముందలి తండా వరకు రూ.90 లక్షల వ్యయంతో మంజూరైన బీటీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో మండల పరిధిలో రోడ్డు లేని గ్రామాలకు బీటీ రోడ్డు సౌకర్యం కల్పించి రవాణా సౌకర్యాన్ని మెరుగుపరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింలు గౌడ్, కొడంగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేష్, మండల నాయకులు రామచంద్ర రెడ్డి, కిష్టప్ప, బురాన్‌పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు జై అనంతయ్య, గణపురం వెంకటయ్య గౌడ్, కామీని పల్లి రాములు, గణపురం చిన్న నరసింహ గౌడ్, కుదురుమళ్ళ వెంకటరాములగౌడ్. బంటు పెద్ద పెంటయ్య. గడ్సింగ పురం మధు గౌడ్, డీ రఘు గౌడ్, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కొండయ్యకు నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ




**చీరాల, జనవరి 1 (జనస్వరం) :** స్థానిక ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య, టీడీపీ యువ నేత మద్దులూరి అమర్నాథ్‌లకు, నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. స్థానిక టీడీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. భారీ కట్ చేసి నూతన సంవత్సర ప్రారంభోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యను చీరాల నియోజకవర్గ పోలీస్ ఉన్నతాధికారులు, మర్యాద పూర్వకంగా కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తొలుత కూటమి నాయకులు, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పలువురు ప్రముఖులు, ప్రజలు, ఎమ్మెల్యే కొండయ్య, టీడీపీ యువ నేత అమర్నాథ్‌లను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాపట్ల ఎమ్మెల్యే కార్యాయలంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**- మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కూటమి నాయకులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు**

**- నూతన సంవత్సర కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేసిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు**



**బాపట్ల, జనవరి 1 (జనస్వరం) :** బాపట్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన నూతన సంవత్సర వేడుకలలో నియోజకవర్గం వ్యాప్తంగా పెద్ద ఎత్తున టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, నూతన సంవత్సర కేక్ కట్ చేసి నియోజకవర్గ ప్రజలకు, టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు పిలుపు మేరకు, అత్యధిక శాతం నాయకులు, అధికారులు, పూలదండలు, బొకేలకు బదులుగా, వినూత్నంగా నోట్ బుక్స్, పెన్నులను, ఎమ్మెల్యే నరేంద్ర వర్మకి అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మెల్యేకి, మాజీ మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు



**నల్లమాడ, జనవరి 1 (జనస్వరం) :** పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి నల్లమాడ మండలానికి చెందిన టీడీపీ కార్యకర్తలు కలిసి బుధవారం పుష్ప గుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ మీరు సుఖ సంతోషాలతో ఉండాలని పార్టీ కోసం బాగా కష్టపడాలని మీ సేవలకు ప్రతిఫలంగా పార్టీ అన్ని విధాలుగా సహాయంగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. మీరు ఇంటికి క్షేమంగా వెళ్లి భార్య పిల్లలతో సుఖంగా ఉండాలని వారు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శంకర్, డాక్టర్ బుట్టి నాగ భూషణం నాయుడు, టీచర్ కనుముక్కల లక్ష్మన్న, కొండ్రెడ్డి బయారెడ్డి, వలం కృష్ణయ్య, అరవింద్ బాబు, శివారెడ్డి, రామకృష్ణ, తిరుపతయ్య, ఎస్ కేశవరెడ్డి, పరకాల అభి, రామప్ప, దొన్నికోట ఆంజనేయులు, దిలీప్, జయప్ప, మాజీ సర్పంచ్ బసిట్టి నాగభూషణ, డైరెక్టర్ నరసింహులు, మహేందర్ నాయక్, ఏం రవికుమార్, కె శ్రీనాథ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యతో ఉన్నత స్థానాల అధిరోహించాలి

**కదిరి రూరల్ సిఐ నాగేంద్ర**





**తనకల్లు, జనవరి 1 (జనస్వరం) :** మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ జన్మదిన సందర్భంగా తనకల్లు తెలుగు మండల యువత అధ్యక్షుడు కావడి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కదిరి రూరల్ సీఐ నాగేంద్ర చేతులమీదుగా పదవ తరగతి విద్యార్థులకు గైడులు స్టడీ మెటీరియల్స్ అందించారు. ఈ సందర్భంగా సీఐ నాగేంద్ర మాట్లాడుతూ ఉన్నత విద్యతో అనుకున్నది సాధించవచ్చని తెలిపారు. సమాజంలో మగవారితో సమానంగా ఆడవారు అన్ని రంగాలలో విజయం సాధిస్తున్నారన్నారు. కావడి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ జన్మదిన పురస్కరించుకుని పిల్లలకు స్టడీ మెటీరియల్స్ అందించడం ఆనందాన్ని ఇస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూరి బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారి హామీదా ఉపాధ్యాయులు తనకల్లు ఎస్సై గోపి టిడిపి నాయకులు నాగేంద్ర ప్రసాద్ శంకర్ నాయుడు షఫీ జిట్టా నాగరాజు విద్యార్థులు పాల్గొన్నారు

## నాగదేవత ఆలయం విగ్రహాలు పరిశీలించిన ఎమ్మెల్యే




**భైంసా జనవరి 1 (జనస్వరం) :** నాగదేవత ఆలయంలో హుండీ దొంగతనం మంగళవారం జరిగిన విషయం అందరికి తెలిసిందే. ఈ సందర్భంగా బుధవారం బీజేపీ నాయకులతో కలిసి ఆలయంలో దొంగతనం విగ్రహాలు ధ్వంసమైన తీరు పరిశీలించారు. ఈ ఘటనపై పోలీస్ శాఖ వేగంగా దర్యాప్తు నిర్వహించే నిందితులను త్వరగా పట్టుకోవాలన్నారు.

## హిందూ ఆలయాలపై దాడులు చేస్తే సహించేది లేదు



**భైంసా, జనవరి 1 (జనస్వరం) :** నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలలో కొన్ని రోజులు నుంచి హిందూ ఆలయాలలో దొంగతనాలు తరుచూ జరుగుతున్నాయి. కానీ అధికారులు పాలకులు పట్టించు కోవడం లేదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భోస్లే మోహన్ రావ్ పటేల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని నర్సింహ స్వామి ఆలయంలో దొంగతనం జరిగి 2 నెలలు గడుస్తున్నా అప్పటికి పోలీస్ శాఖ నిందితులను పట్టుకోలేకపోయారు. గత నెల 31న నాగదేవుత ఆలయంలో హుండీ దొంగతనం చేసి దేవుడు విగ్రహాలు ధ్వంసం చేశారు. ఇలా హిందూ దేవాలయంపై తరుచూ దాడులు జరుగుతునే ఉన్నాయని, అధికారులు, పాలకులు స్పందించి ప్రతి దేవాలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. బాసర పుణ్యక్షేత్రంలో గోవధ జరుగుతున్న అధికారులు చూసి చూడ నట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. నిందితులకు పట్టుకొని చట్టం ప్రకారం చర్యలు తీసుకో వాలని, లేనిపక్షంలో ఆందోళన చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నానన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేత




**భైంసా, జనవరి 1 (జనస్వరం) :** కుంటాల మండలం పెచ్కల్ పహాడ్ గ్రామానికి చెందిన గంగమణికు మంజూరు కావడంతో గంగమణి భర్త గంగాధర్‌కు రూ.60 వేలు సీఎం సహాయ నిది చెక్కును మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి తన నివాసంలో అందజేశారు. పేదలను అన్ని విధాలుగా అదుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి మంత్రి సీతక్కను ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## సీఎం రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు



**హైదరాబాద్, జనవరి 1 (జనస్వరం) :** సీఎం ఏ.రేవంత్ రెడ్డిని బుధవారం, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ మంత్రి సీతక్కతో కలిసి తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఇందిరా శోభన్ పోషల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## షిరిడి సాయి ద్వారకామై ట్రస్ట్ క్యాలెండర్ ఆవిష్కరణ




**హైదరాబాద్, జనవరి 1 (జనస్వరం) :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం, కృష్ణ కాంత్ పార్క్ పక్కన గలా శ్రీ సాయిబాబా దేవస్థానంలో నూతన సంవత్సరం సందర్భంగా షిరిడి సాయి ద్వారామమై ట్రస్ట్, ఆలయ కమిటీ సభ్యులు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

## సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్



**హైదరాబాద్, జనవరి 1 (జనస్వరం) :** సీఎం రేవంత్ రెడ్డిని రహమత్ నగర్, కార్పొరేటర్ సీఎన్ రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.


## చైర్మన్‌కు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు



**భైంసా, జనవరి 1 (జనస్వరం) :** వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ సిందే ఆనంద్ రావ్ పటేల్‌ను కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ ప్రకాష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మనజీ, పోశెట్టి, గొల్ల గంగా రాం, పాటు మాజీ చైర్మన్ రాజన్న, శివలింగయ్య, దిగంబర పటేల్, డైరెక్టర్లు భూమన్న, సాయినాథ్ కార్యాలయానికి వచ్చి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రతి ఇంటా సంతోషాన్ని నింపుతాం

- ప్రజల జీవన ప్రమాణాలు పెంచటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- నూతన సంవత్సర వేడుకలలో మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల, జనవరి 1 (జనస్వరం) :** ప్రతి ఇంటా సంతోష సంబరాలు నింపుతామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలలో మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను, జిల్లా ప్రధాన కార్యదర్శి, యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్‌లను టీడీపీ కార్యకర్తలు అభిమానులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన కార్యకర్తలు, నాయకులు అందించిన సహకారం మరువలేనిదన్నారు. పార్టీ అధిష్టానం ఇచ్చిన ప్రతి పిలుపును అందుకొని ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు పార్టీని బలోపేతం చేయడంలో తీవ్రంగా శ్రమించారని గుర్తు చేసుకున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రజల్లో గందరగోళ వాతావరణం నెలకొని ఉండేదని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ప్రజలు కాస్త ఊపిరి పీల్చుకున్నారని పేర్కొన్నారు. సామాన్య, పేద, మధ్య తరగతి ప్రజల జీవన ప్రమాణాలు పెంచే విధంగా కూటమి ప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నారని వివరించారు. సూపర్ సిక్స్‌లో పొందుపరిచిన ప్రతి పథకాన్ని ప్రాధాన్యత క్రమంలో అందిస్తూ సీఎం చంద్రబాబునాయుడు ప్రజలకు తోడుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల సహాయ సహకారాలతో నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్‌వన్‌గా నిలిపేందుకు కృషి చేస్తున్నట్టు వివరించారు. ఈ వేడుకల్లో నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కళారాధన, దివ్యాంగుల కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు




**నంద్యాల, జనవరి 1 (జనస్వరం) :** నూతన ఆంగ్ల సంవత్సరాది పురస్కరించుకొని కళారాధన, దివ్యాంగుల సంక్షేమ సంఘం, ఐఎంఏ, లయన్స్ క్లబ్, క్రీడా సంఘాల కార్యాలయంలో బుధవారం వేడుకలు నిర్వహించారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, కళారాధన వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణకు కళాకారులు, దివ్యాంగులు, క్రీడాకారులు, క్రీడా సంఘాల నిర్వాహకులు, వైద్యులు, లయన్స్ క్లబ్ సభ్యులు, చిన్న, వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం సభ్యులు, వివిధ రంగాల ప్రజలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో కళా, క్రీడా, దివ్యాంగుల కార్యక్రమాలు, వైద్య శిబిరాలు, సామాజిక సేవా కార్యక్రమాలు, వివిధ సంఘాల సభ్యుల సంక్షేమం కోసం, వారి అభివృద్ధి కోసం ప్రణాళిక రూపొందించి అమలు చేస్తామన్నారు. ఈ సంవత్సర కాలంలో ప్రభుత్వం నుంచి వారికి అందే అటువంటి సౌకర్యాలను కూడా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఉమ్మడి కూటమి ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్ పెంచిందని పేర్కొన్నారు. వారి సంక్షేమం కోసమే మనమంతా కృషి చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

## ఉమ్మడి కూటం ప్రభుత్వంలో ప్రజలు ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలి : ఎంపీ శబరి



**నంద్యాల, జనవరి 1 (జనస్వరం) :** ప్రజలు ఈ ఏడాది ఆనందం, ఆరోగ్యంగా ఉండాలని, 2025 నూతన సంవత్సరంలో జిల్లాలోని అన్ని వర్గాల వారు సుభిక్షంగా ఉండాలని ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి పేర్కొన్నారు. బుధవారం ఎంపీ కార్యాలయంలో ఆనందోత్సవాల మధ్య నూతన సంవత్సర కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. జిల్లా స్థాయి అన్ని శాఖల అధికారులు, బైరెడ్డి అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎంపీ ఇంటికి చేరుకొని పూల బొక్కెలు, దండలు, జ్ఞాపికలు అందించి శాలువలతో సన్మానం చేసి నూతన ఆంగ్ల నామ సంవత్సర వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి కూటమి ప్రభుత్వంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అన్ని పథకాలను దశల వారీగా అమలు చేసేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రైతు సంక్షేమం కోసమే ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనపై ఆమె ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో రాష్ట్రం 10 సంవత్సరాలు వెనక్కి వెళ్లిందని పేర్కొన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలు దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో సీఎం చంద్రబాబు నాయకత్వంలో సర్వతో అభివృద్ధి చెందుతాయని ఆకాంక్షించారు. టీడీపీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బూర్లె రామాంజనేయులును కలిసిన ఉప్పు వెంకటరత్తయ్య



**గుంటూరు, జనవరి 1 (జనస్వరం) :** ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే బూర్లె రామాంజనేయ లును నూతన సంవత్సర సందర్భంగా గుంటూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి ఉప్పు వెం కటరత్తయ్య కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, వారు చేపట్టే అన్ని కార్యక్రమాలు విజయవంతం కావా లని, ఆయురారోగ్యాలుతోటి వుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారని ఉప్పు వెంకట రత్తయ్య తెలియజేశారు.

## పారిశుద్ధ్య కార్మికుల ఋణం తీర్చుకోలేనిది

- పారిశుధ్య కార్మికుల సేవలు వెళ్లకట్టలేనివి
- తెలుగు ప్రజల జీవితాల్లో నిత్యం వెలుగులు నిండాలి
- నూతన సంవత్సర వేడుకల్లో జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి



**గుంటూరు, జనవరి 1 (జనస్వరం) :** సూర్యుడు రాక ముందే విధుల్లోకి చేరి ప్రజలు విసర్జించిన మల ముత్రాలను, చెత్త చెదారాన్ని శుభ్రం చేసి, నిద్ర లేచేలోపు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందిస్తున్న పారిశుధ్య కార్మికుల ఋణం తీర్చుకోలేనిదని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. బుధవారం నూతన సంవత్సరం సందర్భంగా నగరంలో జరిగిన వేడుకల్లో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికులు, కూటమి నేతలు ఆయనకు శుభాకాంక్షలు అందజేసి ఘనంగా సన్మానించారు. తొలుత శ్రీనివాసరావుతోటలో పారిశుధ్య కార్మికులతో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. పీర్లచావిడి సెంటర్, సంపత్ నగర్, నల్ల చెరువు ప్రాంతాల్లో వేడుకలకు హాజరై కేక్ కట్ చేసి ప్రజలకు శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు చేసేటువంటి పనులను ఎవరూ చేయలేరని కొనియాడారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించిన త్యాగధనులంటూ వారిని కొనియాడారు. ప్రత్యక్ష దైవాలుగా పారిశుధ్య కార్మికులు నిలుస్తారని వారికి సమాజం ఎప్పటికీ కృతజ్ఞతగానే ఉంటుందని పేర్కొన్నారు. ఐదేళ్ళ వైసీపీ నియంత పాలన తరువాత ప్రజలు సంతోషంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్నారన్నారు. మోదీ ఆశీస్సులతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలో రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధిగా ముందుకు సాగుతుందని ఆళ్ళ హరి ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి ఉప్పు రత్తయ్య, రెల్లి యువ నేత సోమి ఉదయ్ కుమార్, కార్మిక సంఘ నేత సోమి శంకరావు, బండారు రవీంద్ర, మెహబూబ్ బాషా, సుబ్బారావు, రెల్లి నరసింహ, కోలా అంజి, ఇల్లా చిరంజీవి, బియ్యం శ్రీను, యర్ర శ్రీను, స్టూడియో బాలాజీ, హఫీజ్, సాంబశివరావు నాయుడు, శానిటరీ ఇన్స్పెక్టర్ సాంబయ్య సచివాలయ సిబ్బంది సునీల, లక్ష్మి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ 50 స్వర్ణోత్సవ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



**విఆర్ పురం, జనవరి 1 (జనస్వరం) :** మండల కేంద్రం అయినా రేఖపల్లి సెంటర్‌లో యూటీఎఫ్ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యూటీఎఫ్ స్వర్ణోత్సవాల రాష్ట్ర మహాసభలు సందర్భంగా ప్రతి మండలంలో జెండా ఎగరవేయాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం రేఖపల్లి సెంటర్‌లో జెండా ఆవిష్కరణ సీనియర్ యూటీఎఫ్ సభ్యులు బి.రవికుమార్ చేతుల మీదుగా జెండా ఆవిష్కరించారు. స్వర్ణోత్సవ మహాసభ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్ నాగేశ్వరావు, జిల్లా అడిట్ సభ్యులు డివివి సత్యనారాయణ మాట్లాడుతూ 1974లో ఒక చారిత్రక అవసరంగా, ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత చెన్ను పాటి లక్ష్మయ్య ఆశయ సాధనే లక్ష్యంగా ఏర్పాడిన యూటీఎఫ్ విద్యారంగ వికాసం, ఉపాధ్యాయ సంక్షేమం, తద్వారా సమాజాభివృద్ధికై కృషి చేస్తుందని, అవిశ్రాంత పోరాటాలు, ఆర్థిక క్రమశిక్షణ, రాజీలేని అవినీతి వ్యతిరేక పోరాటాలు, స్వతంత్ర కార్యాచరణ,సమర్థ నాయకత్వం, కార్యకర్తల త్యాగ బుద్ధి వంటి విభిన్న లక్షణాలు కలిగి ఉండడమే గాక ఐక్య ఉద్యమాలకు కీలక పాత్ర పోషిస్తూ ఉపాధ్యాయుల ఆకాంక్షలకు, సామాజిక అవసరాలకు అనుగుణంగా పనిచేయడం వలన అనేక మంది ఆదరాభిమానాలతో ఈ పురోభివృద్ధి సాధ్యమైందని, నేడు ఉపాధ్యాయులకు మెరుగైన ఆర్థిక, పరిస్థితి, సౌకర్యాలు సాధనలో ప్రధాన భూమిక పోషించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఎన్.జగదీష్, కె.వెంకటేశ్వర్లు. ఎన్ రామకృష్ణ, ఎం.బాబు, పి రాజు, ఏ. రాము, కె రాజశేఖర్ టీ అర్జున్, పి లింగారెడ్డి, కె రమేష్, జె వెంకటరెడ్డి, సిహెచ్.వెంకన్నబాబు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చింతమనేనికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎంపీడీఓ, ఉపాధి సిబ్బంది



**దెందులూరు, జనవరి 1 (జనస్వరం) :** స్థానిక ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కు మండల ప్రజా పరిషత్ ఎంపీడీఓ శ్రీదేవి, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ ఫాతిమా కార్యాలయ ఏవో భీమరాజు సిబ్బందితో కలిసి నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కు బొకేలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల ఉపాధి పథకం పీల్ అసిస్టెంట్లు సిబ్బంది ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## దెందులూరులో సందడి చేసిన జిల్లా కలెక్టర్ వేట్రి సెల్వి

- చిన్నారులతో కలిసి చెస్ ఆడిన జిల్లా కలెక్టర్ వేట్రి సెల్వి
- నాలుగు గంటలపాటు బాలసదనంలో సందడి చేసిన జిల్లా కలెక్టర్



**దెందులూరు, జనవరి 1 (జనస్వరం) :** రోజు ఎంతో బిజీగా ఉండే ఏలూరు జిల్లా కలెక్టర్ వేట్రి సెల్వి స్థానిక బాలసదనంలో సందడి చేశారు. నూతన సంవత్సర సందర్భంగా బాలసదనంలో జిల్లా పిడి శారద, డీసీపీవో సూర్య చక్రవేణి, బాల సదనం సూపర్డెంట్ బేబీ సరోజినీలతో కలిసి జిల్లా కలెక్టర్ చిన్నారులతో సందడి చేశారు. అనంతరం బాలసదనంలో ఉన్న చిన్నారులు గోపిక, సిరిల జన్మదిన సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వయంగా కేక్ కట్ చేసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి బహుమతులను అందజేశారు. అనంతరం చిన్నారులతో కలిసి చెస్ ఆడారు. ఐదో తరగతి చదువుతున్న హారికనే చిన్నారి చేతిలో జిల్లా కాకర్ చేస్ పోటీల్లో ఓడిపోయారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థిని కలెక్టర్ అభినందించారు. అనంతరం చిన్నారులు వేసిన డ్రాయింగ్‌ను పరిశీలించారు. చిన్నారులకు ఏ అవసరం వచ్చినా తాను అన్నివేళ అందుబాటులో ఉంటారన్నారు. అనంతరం బాలసాధనను కలెక్టర్ పరిశీలించారు. వారి వెంట దెందులూరు తహసిల్దార్ బత్తుల సుమతి, బాలసదనం పర్యవేక్షకురాలు బేబీ సరోజినీ, అధికారులు ఉన్నారు

## పీఆర్‌టీయూ క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ




**కొయ్యూరు, జనవరి 1 (జనస్వరం) :** పీఆర్‌టీయూ క్యాలెండర్, డైరీలను మండల విద్యా శాఖ అధి కారి ఎల్ రాంబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల ప్రెసిడెంట్ వేంపాటి తలుపులు, సెక్రటరీ పంతులు, అసోసియేట్ ప్రెసిడెంట్ నేతల నారాయణరావు, గోపాల్ కృష్ణ పాల్గొన్నారు.

## హరినామ స్మరణతో మారుమోగుతున్న గ్రామాలు




**అచ్యుతాపురం, జనవరి 1 (జనస్వరం) :** అచ్యుతాపురం మండలంలో ధనుర్మాసం ప్రారంభం నుండి గ్రామాల్లో బ్రహ్మీముహూర్తంలో దేవాలయంల్లో భగవంతుని మేల్కొలిపి, గ్రామంలో హరి నామ స్మరణ చేసుకుంటూ భక్తి భావంతో ప్రజలను మేల్కొలిపే కార్యక్రమం. సమరసతా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక గ్రామాన్ని చూపించి మరొక గ్రామానికి అవగాహన కల్పిస్తూ అన్ని గ్రామాలలో జరిగేలా చైతన్య వంతం చేస్తుంది. బుధవారం దోసూరు శివారు గండివానిపాలెం లో "సమరసతా సేవా ఫౌండేషన్" యలమంచిలి సబ్ డివిజన్ ధర్మప్రచారకులు కొల్లి అప్పారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సూర్యమానం ప్రకారం ధనస్సు రాశిలో సూర్యుడుండే కాలన్ని ధనుర్మాసం అంటారని, మానవులకు ఒక సంవత్సరం దేవతలకు ఒక రోజు ఈ లెక్కన దక్షిణాయనం రాత్రి, ఉత్తరాయణం పగలు. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించిన నాటితో ఉత్తరాయనం ప్రారంబమవుతుంది. కావున ధనుర్మాసం ప్రాతః కాలం వలె పవిత్రమైనదని, ఈ నెల విష్ణుమూర్తికి ప్రీతికరమైనదని, గోదాదేవి ధనుర్మాసమంతా స్వామిని కీర్తించింది, స్వామిని చేరింది. ధనుర్మాసంలో తెల్లవారుజామున చేసే మేలుకొలుపులు, నామ సంకీర్తన చాలా మేలు చేస్తాయన్నారు. ఎస్ఎస్ఎఫ్ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు, గండి అప్పారావు, రాజు, మడ్డు రవి, గండి సురేష్, నాయుడు, దేవి, రాజేశ్వరి, సబ్బవరపు చిన్నికృష్ణ, ఆత్మకూరు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేయాలి : సీఐటీయూ




**యలమంచిలి/అచ్యుతాపురం, జనవరి 1 (జనస్వరం) :** భవన నిర్మాణ కార్మికులు హరిపాలెం, అచ్చుతాపురం, దోసూరు, పూడిమడక గ్రామాల్లో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రాము, మండల కన్వీనర్ కే. సోమనాయుడు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేయాలని, గత ప్రభుత్వం ఆపేసిన బోర్డు పథకాలను కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల కోసం సంక్షేమ బోర్డు పునరుద్ధన చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారు. నేటికీ ఆరు నెలలు గడుస్తున్న ఆమె నేటికీ అమలు కాలేదు. 1214 మెమోను రద్దుచేసి భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు కార్డులు పంపిణీ చేయాలని, పెండింగ్లో ఉన్న క్లైములు పరిష్కరించాలని, ఇంటి నిర్మాణ యజమానులు నుండి ఒక శాతం సెస్సు వసూలు చేసి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని, ఈ నూతన సంవత్సరంలోనైనా భవన నిర్మాణ కార్మికులకు బోర్డు పునరుద్ధరణ చేసి పెండింగ్‌లో ఉన్న క్లైములు పరిష్కరించాలని, భవన నిర్మాణ కార్మికులు ప్రమాదాలు బారిన పడిన వారికి ప్రభుత్వం వైద్య సేవలు అందే విధంగా ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ మణికంఠ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు రాజాన అప్పలనాయుడు, భగీరథ కార్మిక సంఘం నాయకులు శ్రీను, దోసూరు నాయకులు రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలు జాతి పోలురాధా ఎడ్ల పందెలను ప్రారంభించిన చీరాల ఎమ్మెల్యే కొండయ్య

**విశిష్ట అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే సతీమణి బాలకొండమ్మ, యువనేత అమర్నాథ్**




**చీరాల, జనవరి 1 (జనస్వరం) :** నూతన సంవత్సర పర్వదినాన్ని పురస్కరించుకొని, చీరాల మండలం ఈపూరు పాలెం పంచాయతీ పరిధిలోని బోయిన వారిపాలెం గ్రామంలో ఒంగోలు జాతి పోలు రాధా ఎడ్ల పోటీలను ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, ధర్మపత్ని బాలకొండమ్మ, టీడీపీ యువ నేత గౌరీ అమర్నాథ్‌లతో కలిసి, ప్రారంభించారు. ఎమ్మెల్యే కొండయ్య, టీడీపీ యువ నేత అమర్నాథ్‌లు ఎడ్ల బండి నడిపటం, పోటీలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తొలుత ఎమ్మెల్యే కొండయ్య దంపతులు, టీడీపీ యువనేత అమర్నాథ్‌లకు, నిర్వాహకులు ఘన స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా, వీక్షకులకు ఇబ్బంది కలుగకుండా, చీరాల రూరల్ ఎస్సై చంద్రశేఖర్, పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పోటీలను వీక్షించేందుకు చీరాల పరిసర ప్రాంత ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# సినిమా రంగంలో భవిష్యత్తు అమరావతిదే!

**- తొలి రోజుల్లో టాలీవుడ్‌కు బెజవాడే కేంద్రంగా ఉండేది**

**- ఏపీ సీఎం చంద్రబాబునాయుడు**




**అమరావతి, జనవరి 1 (జనస్వరం) :** సినిమా రంగంలో భవిష్యత్తులో అమరావతి కూడా ప్రభావం చూపే ప్రాంతం అవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఆయన ఇక్కడ టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో బుధవారం పిచ్చాపాటిగా మాట్లాడారు. ఆ సమయంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో సినిమా రంగం ప్రస్తావన వచ్చింది. 'మొదట్లో సినిమా రంగానికి బెజవాడ కేంద్ర స్థానంగా ఉండేది. తర్వాత తెలుగు సినిమా పరిశ్రమ హైదరాబాద్‌కు తరలి వచ్చినా ఆదాయ పరంగా కోస్తా ప్రాంతమే సినిమా రంగానికి కీలకంగా ఉండేది. కాని కాల ప్రవాహంలో హైదరాబాద్ జనాభా కోటి దాటి పోయి అక్కడ సినిమా రంగానికి ఆదాయం పెరిగింది. దీంతో ఆ రంగంలో హైదరాబాద్ ప్రాముఖ్యం విస్తరించింది. కాని ఇప్పుడు పరిస్థితి ఇంకా మారింది. తెలుగు సినిమాలకు ఇప్పుడు విదేశాల్లో ఎక్కువ ఆదాయం వస్తోంది. విదేశాలను దృష్టిలో పెట్టుకొని సినిమాల తయారీ, పంపిణీ జరుగుతోంది. అయినా ఆదాయపరంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్‌దే ప్రముఖ స్థానం. భవిష్యత్తులో అమరావతి కూడా ప్రభావం చూపించే స్థాయికి రావచ్చు' అని ఆయన పేర్కొన్నారు. బెనిఫిట్ షోలకు తెలంగాణ ప్రభుత్వం అనుమతులు నిలిపివేసినా ఏపీ ప్రభుత్వం అనుమతులు ఇవ్వడానికి సినీ రంగం నుంచి వచ్చిన విజ్ఞప్తులు కారణమా అన్న ప్రశ్నకు సమాధానాన్ని ఆయన దాటవేశారు. 'మనం దృష్టి పెట్టాల్సిన పెద్ద పెద్ద అంశాలు వేరే ఉన్నాయి. వాటిపై పనిచేయడం మాకు ప్రయారిటీ' అని ఆయన వ్యాఖ్యానించారు.

## సాగర్ స్పిల్‌వేలో మళ్లీ గుంతలు!

**- మరమ్మతులు చేసి రెండేళ్లు కూడా గడవలే..**

**- ప్రమాదంలో నాగార్జునసాగర్ జలాశయం**



**హైదరాబాద్/నాగార్జునసాగర్, జనవరి 1 (జనస్వరం) :** తెలుగు రాష్ట్రాల వరదాయిని అయిన నాగార్జునసాగర్ జలాశయం ప్రమాదంలో పడింది. సాగర్‌కు ముప్పు పొంచి ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నా.. డ్యామ్‌కు రక్షణ కల్పించే శాశ్వత చర్యలు చేపట్టడం లేదు. సాగర్ స్పిల్‌వే ఓగీ(క్రెస్ట్ గేట్ల నుంచి విడుదలయ్యే నీరు వెళ్లే ప్రదేశం)లో గుంతలు బయటపడ్డాయి. స్పిల్‌వే ఓగీకి రూ.16.54 కోట్లతో మరమ్మతులు చేసి రెండేళ్లు కూడా కాలేదు. సాగర్ డ్యామ్ 26 బ్లాకులుగా ఉండగా ఆయా బ్లాకుల్లో 1-6 మీటర్ల లోతు వరకు గుంతలు ఏర్పడ్డాయి. సుదీర్ఘ విజ్ఞప్తుల అనంతరం గత ప్రభుత్వం మరమ్మతులకు ఉపక్రమించింది. కీలకమైన స్పిల్‌వే ఓగీతో పాటు బకెట్ పోర్షన్ (నీళ్లు డ్యామ్ నుంచి కిందికి దిగి.. సుడులు తిరుగుతూ వెళ్లే ప్రదేశం)లో మరమ్మతులకు రూ.16.54 కోట్లు అవుతాయని అంచనా వేసి, టెండర్లు పిలిచారు. అయితే కీలక ప్రాజెక్టుల పనులు చేసే ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థలేవీ ముందుకు రాలేదు. ప్రభుత్వం నిధులు ఇచ్చినప్పుడే తీసుకోవడానికి సిద్ధపడిన ఓ సంస్థ టెండర్లు వేసి.. పనులు దక్కించుకుంది. కానీ, స్పిల్‌వే ఓగీతో పాటు బకెట్ పోర్షన్ మరమ్మతులకు అవసరమైన సామగ్రి తరలించాలంటే ఏపీవైపు ఉన్న మార్గమే కీలకం. కమీషన్ల కక్కుర్తితో ఆ ప్రాంత ప్రజాప్రతినిధి నెలరోజుల పాటు సామగ్రిని తరలించకుండా అడ్డుకున్నారు. ఆ ప్రజాప్రతినిధులతో ఎలాగోలా సంప్రదింపులు జరిపి పనులు ప్రారంభించారు. గుంతలు పడిన ప్రదేశాన్ని ఎయిర్ వాటర్ జెట్‌తో శుభ్రం చేసి, ఆ తర్వాత గ్రౌటింగ్, డ్రిల్ చేసి, రాడ్లు బిగించి, పాత, కొత్త కాంక్రీట్‌కు కెమికల్ ట్రీట్‌మెంట్.. ఇలా క్రమక్రమంగా పనులు చేయాల్సి ఉండగా అలాంటివేమీ జరగలేదని నిపుణులు గుర్తించారు. పనులన్నీ డ్యామ్ సేఫ్టీ రివ్యూ ప్యానెల్‌తో పాటు కేంద్ర జలవనరుల సంఘం పర్యవేక్షణలో చేస్తే ఫలితాలు వస్తాయని, అలా కాకుండా గుడ్డిగా చేయడం వల్ల ఓగీ మరమ్మతులు ఎక్కువ కాలం ఉండవని తేల్చారు. అనుకున్నట్లుగానే స్పిల్‌వే ఓగీలో మళ్లీ గుంతలు బయటపడ్డాయి. నాగార్జునసాగర్ ఆపరేషన్, మెయింటెనెన్స్ విషయంలో అంతర్జాతీయ ఖ్యాతి కలిగిన రాష్ట్ర నిర్మాణ సంస్థలను ఒప్పించే ప్రక్రియను గత ప్రభుత్వం చేయలేదు. ఇక ఈ ప్రాజెక్టు ఓఅండ్ఎం నిధులను గ్రీన్ చానల్ జాబితాలో పెట్టి ఉంటే కీలక సంస్థలు పనులు చేసేందుకు ముందుకు వచ్చేవని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా మరమ్మతులను జాగ్రత్తగా చేయించాలని కోరుతున్నారు.

**త్రిశంకు స్వర్గంలో సాగర్ నిర్వహణ**

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ అనంతరం శ్రీశైలం నిర్వహణను ఏపీ చూస్తుండగా.. సాగర్ నిర్వహణ తెలంగాణ చూసేది. 2023 అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సమయంలో నాటి ఏపీ సీఎం జగన్ ఆదేశాలతో పోలీసు యంత్రాంగమంతా సాగర్‌పైకి దండెత్తి, ఏపీ వైపు ఉన్న 13 గేట్లను స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఆ తర్వాత ప్రాజెక్టు నిర్వహణ దైవాధీనంగా మారింది. గత ఏడాది నిర్వహణ పనులన్నీ తెలంగాణే చూసుకున్నా.. ప్రాజెక్టు కృష్ణాబోర్డు పాక్షిక నియంత్రణలో ఉంది. ప్రాజెక్టు నిర్వహణను పూర్తిగా తెలంగాణకు అప్పగిస్తే.. మరమ్మతులు చేసే అవకాశాలున్నాయి.

## రోజూ స్టేషన్‌కొచ్చి మర్యాదలు చేయండి

**- 2 గంటలపాటు రిసెప్షన్‌లో కూర్చుని ఫిర్యాదుదారులకు స్వాగతం పలకండి**

**- ఇద్దరు యువతీయువకులకు కోర్టు కండిషనింగ్ బెయిల్**

**- రోడ్డు ప్రమాదానికి కారణమై, పోలీసులను తిట్టినందుకు**



**బంజారాహిల్స్, జనవరి 1 (జనస్వరం) :** మద్యం మత్తులో కారు నడిపి డివైడర్‌కు ఢీకొట్టడమే కాకుండా పోలీసులను దుర్భాషలాడిన ఇద్దరు యువతీయువకులకు కోర్టు బెయిలిస్తూనే విచిత్రమైన షరతులు విధించింది. 15 రోజుల పాటు రోజూ ఠాణాకు వెళ్లి రెండు గంటలపాటు రిసెప్షన్‌లో కూర్చోవాలని, అక్కడికి వచ్చే ఫిర్యాదుదారులకు స్వాగతం పలకాలని సూచించింది. మారెడ్‌పల్లికి చెందిన దయా సాయిరాజ్ ప్రముఖ వ్యాపారి. తన గర్ల్‌ఫ్రెండ్‌తో కలిసి ఈ నెల 28న జూబ్లీహిల్స్ జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్‌లో ఓ పార్టీకి వచ్చాడు. అక్కడ ఇద్దరు మద్యం తాగారు. అనంతరం ఇంటికి వెళ్లేందుకు అర్ధరాత్రి తర్వాత బెంజ్ కారులో బయలు దేరారు. రోడ్డు నెంబరు 45లో సినీనటుడు బాలకృష్ణ ఇంటికి సమీపంలోకి రాగానే మితిమీరిన వేగంతో ఉన్న వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి గాల్లో లేచి రోడ్డుకు ఆవలివైపు పడింది. బెలూన్లు తెరుచుకోవడంతో ఇద్దరికి సురక్షితంగా బయటపడ్డారు. జూబ్లీహిల్స్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఇద్దరిని పోలీసుస్టేషన్‌కు తరలించారు. అక్కడ ఆ ఇద్దరు పోలీసుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ దుర్భాషలాడారు. వారిపై వివిధ సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేసుకొని న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చారు. న్యాయమూర్తి వారికి బెయిల్ మంజూరు చేస్తూ 15 రోజుల పాటు రిసెప్షన్‌లో ఉండి, అక్కడికొచ్చే వారిని మర్యాద పూర్వకంగా పలకరలించాలని కండిషనల్ బెయిల్ ఇచ్చింది. కాగా బుధవారం ఈ కండిషన్‌ను సరిగ్గా పాటించకపోవడంతో యువకుడు, యువతిని పోలీసు అధికారులు మందలించారు. మరోసారి కోర్టుకు పంపిస్తామంటూ హెచ్చరించారు.

## 1600 మందికి రూ.24.16 కోట్లు లబ్ధి

**- నూతన సంవత్సరం తొలిరోజు సీఎంఆర్ఎఫ్ ఫైలుపై చంద్రబాబు సంతకం**

**- కూటమి ప్రభుత్వంలో 9,123 మందికి లబ్ధి**



**అమరావతి, జనవరి 1 (జనస్వరం) :** నూతన సంవత్సరం తొలిరోజున బుధవారం సీఎం చంద్రబాబు పేదలకు ప్రయోజం కలిగించే సీఎం సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) ఫైలుపై సంతకం చేశారు. ఒకేసారి 1600 మందికి రూ.24.16 కోట్ల నిధులు విడుదల కానున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి డిసెంబరు 31 వరకూ రూ.100 కోట్లకు పైగా సాయం చేసింది. తాజాగా చంద్రబాబు సంతకంతో మరో రూ.24.16 కోట్లు విడుదల కానున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మొత్తం 9,123 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రయోజనం పొందారు.

## వారంపాటు బాబు బిజీ

**- నేడు మంత్రివర్గ సమావేశం**

**- 4న విశాఖలో నేవీ డేకు హాజరు**

**- 6, 7 తేదీల్లో కుప్పం టూరు**

**- 8న విశాఖలో మోదీ పర్యటనకు**

**- నాలుగో వారంలో దావోసకు**



**అమరావతి, జనవరి 1 (జనస్వరం) :** కొత్త సంవత్సరంలో వరుసగా వారం రోజులు సీఎం చంద్రబాబు పర్యటనల్లో బిజీగా గడపనున్నారు. గురువారం వెలగపూడి సచివాలయంలో ఆయన అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరుగనుంది. మూడో తేదీ రాత్రి హైదరాబాద్ వెళ్లి తెలుగు సభల కార్యక్రమంలో పాల్గొంటారు. 4న విశాఖలో నేవీ డే వేడుకలకు హాజరవుతారు. ఆరు, ఏడు తేదీల్లో తన నియోజకవర్గం కుప్పంలో పర్యటిస్తారు. 8న విశాఖ జిల్లాలో జరిగే ప్రధాని మోదీ పర్యటనలో పాల్గొంటారు. ఈ నెల 20 నుంచి 25వ తేదీ వరకు స్విట్జర్లాండ్‌లోని దావోసలో పర్యటించనున్నారు. అక్కడ వరల్డ్ ఎకనమిక్ ఫోరం వార్షిక సదస్సులో పాల్గొనాల్సిందిగా ఆయనకు ఆహ్వానం అందింది. మంత్రులు లోకేశ్, టీజీ భరత్, సీఎం అదనపు కార్యదర్శి కార్తికేయ మిశ్రా, ప్రైవేట్ సెక్రటరీ కృష్ణ కపర్థి రావి, సీఎస్‌వో శ్రీనాథ్ బండారు, వైద్యాధికారి ఎండీ. అజారుద్దీన్‌తో కూడిన బృందం 19నే దావోసకు బయల్దేరుతుంది. వీరి పర్యటనను ఖరారు చేస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. 'షేపింగ్ ది ఇంటెలిజెంట్ ఏజ్' అనే థీమ్‌తో నిర్వహించే వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు ప్రపంచస్థాయి పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు హాజరు కానున్నారు. వారి పెట్టుబడులను ఆకర్షించేందుకు చంద్రబాబు దావోసను వేదికగా ఉపయోగించుకోనున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఉన్న సహజ వనరులు, అవకాశాల గురించి పెట్టుబడిదారులకు వివరిస్తారు. వివిధ చర్చల్లో చురుగ్గా పాల్గొంటారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధి, నూతన ఆవిష్కరణలు, పారిశ్రామిక పాలసీలు, సుస్థిర అభివృద్ధి, మౌలిక సదుపాయాల అభివృద్ధి, వ్యవసాయం, మాన్యుఫాక్చరింగ్, ఐటీ తదితర రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించాలని చంద్రబాబు భావిస్తున్నారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం మార్గదర్శకాల ప్రకారం దావోస్ సదస్సు వద్ద ఏపీ ప్రభుత్వం ఒక స్టాల్‌ను ఏర్పాటు చేసేందుకు 500 చదరపు మీటర్ల స్థలాన్ని కేంద్రం రిజర్వ్ చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

**ప్రజల నుంచి వినతులు**

సీఎం చంద్రబాబు మధ్యాహ్నం టీడీపీ కేంద్ర కార్యాలయానికి వచ్చారు. పార్టీ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తనను కలిసి శుభాకాంక్షలు తెలిపేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులతో సాయంత్రం వరకు ఆయన ఫొటోలు దిగారు. పలువురు దివ్యాంగులు, బాధితులు తమ సమస్యలపై వినతిపత్రాలు ఇవ్వగా, పరిష్కరిస్తానని సీఎం హామీ ఇచ్చారు.

**త్వరలో మరింత మంచి చూస్తారు!**

**భవిష్యత్ తెలుగువాళ్లదే..: సీఎం**

తెలుగువారికి మంచి జరిగేలా అనేక కార్యక్రమాలు చేపట్టామని.. భవిష్యత్ మన తెలుగు వాళ్లదేనని సీఎం చంద్రబాబు అన్నారు. త్వరలోనే మరింత మంచి చూస్తారన్నారు. కొత్త సంవత్సరం తొలి రోజున సీఎం ఇంద్రకీలాద్రిపై ఉన్న కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. 'తెలుగు వారికి, భారతీయులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు.. ప్రజలు, రాష్ట్రం అభివృద్ధి చెందేలా దుర్గమ్మ చల్లని చూపు మనపై ఉంది.. అందరికీ ఆదాయం పెరిగి, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నా.. అందరికీ శుభం, మంచి జరగాలని దుర్గమ్మను ప్రార్థించా' అని తెలిపారు.

## హోరాహోరీగా సాగిన కుచ్చర్లపాటి రామకృష్ణ రాజు మెమోరియల్







**కుక్కునూరు, జనవరి 1 (జనస్వరం) :** వారం రోజులుగా హోరాహోరీగా సాగిన కుచ్చర్లపాటి రామకృష్ణ రాజు మెమోరియల్‌లో జనవరి ఒకటో తారీఖున సుకూర్ 11 వర్సెస్ తాటుకూరు కొమ్ము మధు 11 టీంలు తలపడ్డాయి. ఇందులో భాగంగా మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నటువంటి తట్కూర్ గోమ్ము మధు 11 టీమ్ 9.4 పవర్‌లో 67 రన్స్ కొట్టి ఆల్ అవుట్ కావడం జరిగింది. తర్వాత బరిలోకి దిగిన కుక్కునూరు సుకూర్ 11 టీమ్ కేవలం 6. 5 పవర్ లోనే 71 రన్స్ కొట్టి విజయం సాధించారు. ఈ టీంలో 136 రన్స్ కొట్టిన సమీర్ కు బెస్ట్ బ్యాట్స్మెన్ అందజేయడం దక్కింది. 14 వికెట్లు తీసిన సమీర్‌కు బెస్ట్ బౌలర్ దక్కింది. 10 క్యాచ్లు లు 2 రన్ అవుట్లు 2 స్టెంపులు చేసిన బుచ్చిరాజుకు బెస్ట్ ఫీల్డర్ ట్రోఫీ అందుకున్నాడు. ఈ ట్రోఫీ మొత్తంలో 136 రన్స్ 14 వికెట్స్ తీసినటువంటి సమీర్ కు మాన్ ఆఫ్ ది టోర్నమెంట్ దక్కింది. ఈ రెండు టీమ్ లో గెలుపొందినటువంటి కుక్కునూరు సుకూర్ 11 తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముప్పాల శివయ్య ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి బహుమతి ప్రధానం చేశారు. మొదటి బహుమతి క్రింద గెలుపొందిన టీంకు కుక్కునూరు టీడీపీ సీనియర్ నాయకులు కుచ్చర్లపాటి రామకృష్ణ రాజు జ్ఞాపకార్థంగా అతని కుమారుడు ఏలూరు పార్లమెంట్ సభ్యులు కుచ్చర్లపాటి అప్పలరాజు రూ. 20000లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీకి పునాది వేసిన రామకృష్ణ రాజు మన మధ్యలో లేకపోవటం చాలా బాధాకరమని, ఆయన స్ఫూర్తిని గుర్తు చేసుకొని ఈ ఒక్క క్రికెట్ టోర్నమెంట్ ని నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. రెండవ బహుమతి కింద వెలేరుపాడు మండలం తాటుకూరు గొమ్ము మధు 11 టీంకు ముప్పాల వెంకట్రావు జ్ఞాపకార్థం వారి కుమారులు 15000 వేల రూపాయలను రెండవ బహుమతిగా అందజేశారు. ముప్పాల శివయ్య మాట్లాడుతూ యూత్ లో క్రీడా స్ఫూర్తిని పెంపొందిచడం చాలా సంతోషంగా ఉందని, ఇదే క్రమంలో ముమ్ముందు మంచి కార్యక్రమం చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముప్పాల శివయ్య, కుచ్చర్లపాటి అప్పలరాజు, వనమా భాగ్యలక్ష్మి, బాలాజీ, తాళ్లూరి సురేష్, కర్రి వెంకట రామారావు, మాధవరావు, కృష్ణార్జున రావు, మారేడుబాక ఎంపీటీసీ ముప్పాల శ్రీదేవి, ఒంటిపల్లి గంగరాజు, కొల్లు రాములు,గాడిద రాఘవులు, నక్క శ్రీనివాస్, బండి పున్నయ్య, పాల్గొన్నారు.

## పర్చూరు వైసీపీ సమన్వయ కర్తగా గాదె మధుసూదనరెడ్డి



**పర్చూరు, జనవరి 1 (జనస్వరం) :** పర్చూరు వైసీపీ సమన్వయకర్తగా గాదె మధుసూదన్ రెడ్డిని నియమిస్తూ వైసీపీ కేంద్ర కార్యాలయం నియామక ఉత్తర్వులు జారీ చేసింది. పార్టీ అధినేత వైఎస్ జగన్ ఆదేశాల మేరకు, మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి కుమారుడు, ప్రముఖ నేత, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గాదె మధుసూదన రెడ్డిని నియమించినట్లు ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు. నూతన సంవత్స రానికి, పర్చూరు నియోజకవర్గానికి నూతన నాయకత్వాన్ని నియమిస్తూ వైసీపీ తీసుకున్న నిర్ణయం, పార్టీ శ్రేణులలో నూతన ఉత్సాహాన్ని, నింపుతుందని, ఆ పార్టీ నేతలు మధుసూదన్ రెడ్డి నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు సమన్వయకర్తగా వ్యవహరించిన ఎన్ఆర్ఐ యడం బాలాజీ, ఇటీవల మాజీ సీఎం వైఎస్ జగన్‌తో సమావేశమై చర్చించిన అనంతరం, నూతన సమన్వయకర్తను నియమించినట్లు తెలుస్తోంది.

## పేద మహిళలకు చీరలు పంపిణీ




**బాపట్ల, జనవరి 1 (జనస్వరం) :** నూతన సంవత్సరం సందర్భంగా పట్టణంలోని బేతాని కాలనీ చర్చిలో, బాపట్ల పార్లమెంట్ సభ్యులు, లోక్‌సభ ప్యానెల్ స్పీకర్ తెన్నేటి కృష్ణప్రసాద్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, హాజరైన పాస్టర్లు, దైవజనులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

**అధైర్యపడవద్దు.. అన్ని విధాల అండగా ఉంటా..**

నూతన సంవత్సరం సందర్భంగా, అద్దంకి నియోజకవర్గానికి చెందిన స్పెషల్ స్కూల్ ఫర్ డెఫ్ విద్యార్థులు, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ని కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీ కృష్ణ ప్రసాద్, వారికి పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసి, అధైర్యపడవద్దు.., అన్ని విధాలా అండగా ఉంటానని, స్కూల్ యాజమాన్యానికి భరోసా ఇచ్చారు.

## అరట్లకోట ఎంబి చర్చిలో నూతన సంవత్సర వేడుకలు



**పాయకరావుపేట, జనవరి 1 (జనస్వరం) :** మండలంలోని అరట్లకోట ఎఎంబి (అప్పారావు మెమోరియల్ బాప్టిస్ట్) చర్చిలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా పెద్ద సంఖ్యలో ఆలయానికి వచ్చిన క్రైస్తవ సోదరులు యేసుక్రీస్తుకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. స్థానిక చర్చి పాస్టర్ గెడ్డం జయనాథ్ కుమార్ దేవుని వాక్య సందేశాన్ని అందించారు. ఈ సంధర్భంగా చర్చిలో పాటల పోటీలు, క్విజ్ పోటీలు నిర్వహించి, పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. సంఘ వ్యవస్థాపకులు రాయి రమేష్ బాబు, సమత దంపతులు సంఘ విశ్వాసులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.